## క్లుప్తంగా

### ఏఎంసీ సెక్రెటరీగా షంషీర్



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ సెక్రెటరీగా ఎండీ.షంషీర్ సోమవారం విధుల్లో చేరారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో గ్రేడ్ 2 సెక్రెటరీగా పని చేస్తున్న షంషీర్ పదోన్నతిపై గ్రేడ్-1 సెక్రెటరీగా మహబూబాబాద్‌కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను ఏఎంసీ చైర్మెన్ కత్తెరసాల విద్యాసాగర్, ప్రస్తుత సెక్రెటరీ రాజేందర్, సూపర్‌వైజర్ రమేష్, మార్కెట్ సిబ్బంది బొకే అందజేసి శాలువకప్పి సన్మానించారు.

### తిరుగుబాటు చేస్తాం

దంతాలపల్లి: రైతుల ధాన్యాన్ని త్వరలో కాంటాలు నిర్వహించి మిల్లులకు తరలించకుండా జాప్యం చేస్తే రైతులతో కలిసి తిరుగుబాటు చేస్తామని డోర్నకల్ నాయోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ రామచంద్రనాయక్ అన్నారు. సోమవారం మండలంలోని వేములపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బట్టునాయక్, సెగ్గం గణేష్, మహేందర్‌రెడ్డి, బుచ్చయ్య పాల్గొన్నారు.

### పాలాభిషేకం

మహబూబాబాద్ అర్బన్: కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజేషన్ చేసిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఇంటర్మీడియట్ విద్యాశాఖ కార్యాలయం ఎదుట రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ కళాశాలల కాంట్రాక్టు అధ్యాపకులు అసోసియేషన్ 475 ఆధ్వర్యంలో సోమవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీజీసీఎల్‌ఏ జిల్లా నాయకులు శ్రీధర్‌సింగ్, కుమారస్వామి, లైబ్రేరియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పెండ్లి అశోక్, అధ్యాపకులు రవీందర్, జోక్య నాయక్, చొప్పరి శ్రీనివాస్, సదాశివ, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

### బీరన్న కామరావతి కల్యాణం



గూడూరు: మండలంలోని గాజులగట్టులో సోమవారం కురుమ కులస్థుల ఆరాధ్యదైవం బీరన్న కామరావతి కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతీ ఇంటి నుంచి బోనంతో బయలుదేరి నైవేద్యం సమర్పించారు. తహసీల్దార్ అశోక్‌కుమార్, చీర భిక్షపతి, కంచ అనిల్, సునీల్, సాయి పాల్గొన్నారు.

### ‘ప్రీ గ్రాడ్యుయేషన్ డే’

డోర్నకల్: మండంలోని తొడేళ్లగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ప్రీ గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా జరిగాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐదేళ్లు పూర్తి చేసుకున్న పిల్లలకు గ్రామ సర్పంచ్ పగడాల అంజయ్య సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు భద్రకాళి, నీరజ, సలీమా, దేవకి పాల్గొన్నారు.

### పౌష్టికాహారంతో ఆరోగ్యం

గూడూరు: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంతో గర్భిణీలు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ నీలోఫర్ అజ్మీ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం సామూహిక సీమంతాలు నిర్వహించారు.

### కొనసాగుతున్న దీక్ష



ఎంపీడీఓ కార్యాలయం ఆవరణంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల దీక్షలు సోమవారం కొనసాగాయి. జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలని కళ్ల గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. - సాక్షి నెట్‌వర్క్

# మే డే వేడుకలు



మహబూబాబాద్ రూరల్: వ్యవసాయ మార్కెట్ ఎదుట..



గార్ల: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



తొర్రూరు: ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు



మహబూబాబాద్ అర్బన్‌లో..



నెల్లికుదురు: జెండా ఎగురవేస్తున్న నాయకులు



కేసముద్రంలో..

జిల్లా వ్యాప్తంగా ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలను సోమవారం సీపీఐ, సీపీఎం, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా, న్యూడెమోక్రసీ పార్టీలు, సీఐటీయూ, పలు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఎగుర వేసి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు.

- సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్: మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి



మరిపెడ: జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ నవీన్



బయ్యారంలో..



మహబూబాబాద్ రూరల్: మేడే వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



గార్ల: ఎర్రజెండాతో చిన్నారి..



మరిపెడ రూరల్: అబ్బాయిపాలెంలో..



నెహ్రూ సెంటర్‌లో..



తొర్రూరు రూరల్: గుర్తూరులో..



దంతాలపల్లి: ర్యాలీగా వెళ్తున్న నాయకులు



కొత్తగూడలో..



డోర్నకల్‌లో..



కురవిలో..



పెద్దవంగర: అవుతాపురంలో..



గూడూరు: వేడుకల్లో వీఓఏలు



నర్సింహులపేటలో..

## కేసీఆర్ హయాంలో పండుగలకు ప్రాధాన్యం

● మంత్రి దయాకర్‌రావు

తొర్రూరు: సీఎం కేసీఆర్ హయాంలోనే తెలంగాణ పండుగలకు ప్రాధాన్యం లభిస్తోందని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. డివిజన్ కేంద్రంలోని దుబ్బతండాలో సోమవారం ప్రారంభమైన దుర్గామాత ఉత్సవాల్లో మంత్రి దయాకర్‌రావు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ.. గ్రామ దేవతల ఆశీస్సులతోనే పాలకుర్తి నియోజకవర్గంలోని పల్లెలు సుభిక్షంగా ఉన్నాయన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో తొర్రూరును ఉమ్మడి జిల్లాలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇప్పటికే రూ.150 కోట్ల మేర పనులు చేపట్టినట్లు, మరో రూ.71కోట్ల అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, పట్టణ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ సోమేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్ ధరావత్ సునిత జైసింగ్, మాజీ సర్పంచ్ రాజేష్‌నాయక్, ఆలయ చైర్మన్ వాగ్యానాయక్, నాయకులు సోమన్న, నెహ్రూ పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న మంత్రి దయాకర్‌రావు

## వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం





నెల్లికుదురు: మాట్లాడుతున్న సతీష్‌రెడ్డి

నెల్లికుదురు: పదో తరగతి వేసవి శిక్షణా తరగతులను స్థానిక పీఆర్‌టీయూ బాధ్యులతో కలిసి సోమవారం ప్రారంభినట్లు పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఆయన మాట్లాడుతూ.. బాల్యం నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్ష కార్యదర్శులు సొంటిరెడ్డి యుగేందర్‌రెడ్డి, కందగట్ల రాకేష్ కుమార్, ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్, లక్ష్మణ్, లింగమూర్తి, బిక్కు పాల్గొన్నారు.

**క్రీడలను నేర్చుకోవాలి**

దంతాలపల్లి: మండలకేంద్రంలో గల జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో సోమవారం సర్పంచ్ దర్శనాల సుస్మిత వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ఉదయం సాయంత్రం పాఠశాలలో క్రీడలను నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు శ్రీనువాస్, సంజయ్‌కుమార్, శంకరయ్య, ఫిజికల్ డైరెక్టర్ ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

**క్రీడలతో దేహదారుఢ్యం**

గార్ల: క్రీడలతో యువకుల్లో దేహధారుఢ్యం పెంపొందుతుందని ఎస్సై బానోత్ వెంకన్న తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో బాస్కెట్‌బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంపును ఆయన లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. కోచ్ ఉమేష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

తొర్రూరు: అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య కోరారు. డివిజన్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని సోమవారం బీజేపీ నాయకులు సందర్శించారు. సమస్యపై తహసీల్దార్ నాగేంద్రప్రసాద్‌కు పార్టీ నాయకులు ఫోన్ చేయగా తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలన్నారు. కార్యక్రమంలో అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి పరుపాటి రామ్మోహన్‌రెడ్డి, నాయకులు మధుసూదన్ రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.



ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

## తడిసిన ధాన్యం.. నీట మునిగిన వరి

జిల్లా వ్యాప్తంగా ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దయ్యాయి. సోమవారం ఉదయం ధాన్యమంతా వరదకు కొట్టుకు పోవడంతో రైతులు కన్నీరుమున్నీరుగా రోధించారు. పలుచోట్ల విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. - సాక్షి నెట్‌వర్క్



నర్సింహులపేట: ధాన్యంపై కప్పిన టార్పాలిన్‌లో నిలిచిన నీరు



పెద్దవంగర: మొలకెత్తిన వరి ధాన్యం చూపుతున్న రైతు



డోర్నకల్‌లో కూలిన దుకాణాల షెడ్



నెల్లికుదురు: వర్షానికి తడిసిన ధాన్యం రాశులు




తొర్రూరు రూరల్: పత్తేపురంలో నీటిలో మునిగిన వరిపంట

## సంక్షిప్త సమాచారం

**ఆరోగ్య సూత్రాలు పాటించాలి**

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులు ఆరోగ్యం సూత్రాలు పాటించాలని భారత్ వికాస్ పరిషత్ జిల్లా అధ్యక్షులు బండి నరేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ ఫార్మసీ కళాశాల విద్యార్థినులకు సోమవారం ఎనిమియా ముక్త భారత్ వికాస్ పరిషత్ మానుకోట శాఖ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, మెడికల్ ఆఫీసర్, భారత్ వికాస్ పరిషత్ జిల్లా కార్యదర్శి మార్గం శ్రీనివాస్, నాయకులు నాగేందర్, విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

**యూనిఫాంల అందజేత**



కేసముద్రం: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం మార్కెట్ చైర్‌పర్సన్ నీలం సుహాసినిదుర్గేష్ దడువాయిలకు యూనిఫాంలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వోలం చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నజీర్‌అహ్మద్, రైతుబంధుసమితి మండల కోఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు వీరునాయక్, తదితరులు పాల్గొన్నారు.

**రోగులకు పాలు, పండ్లు పంపిణీ**

గార్ల: ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ జన్మదినం సందర్భంగా సోమవారం గార్లలో బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు ఆస్పత్రిలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపీపీ శివాజీచౌహాన్, సర్పంచ్‌లు అజ్మీర బన్సీలాల్, మోతీలాల్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

**పార్టీ గద్దె కూల్చివేతపై ఫిర్యాదు**

డోర్నకల్: మండలంలోని గొల్లచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గద్దె కూల్చివేతపై పార్టీ నాయకులు సోమవారం డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నాయకుడు పగిడిపాల వెంకటేశ్వర్లు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన అనంతరం మాట్లాడుతూ.. గొల్లచర్ల గ్రామపంచాయతీ కార్యాలయ ప్రహరీ ప్రక్కన ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ గద్దెను గ్రామానికి చెందిన చేరెడ్డి భిక్షంరెడ్డి కూల్చివేశాడని, అడ్డుకోబోయిన తనను దూషించారని ఆరోపించారు.

**నిలిచిన విద్యుత్ సరఫరా**

డోర్నకల్: ఉడుం విద్యుత్ స్థంభంపై పడటంతో ఆదివారం సాయంత్రం పట్టణంలో రెండు గంటలకు పైగా విద్యుత్ సరఫరా నిలిచింది. సిబ్బంది ఓ స్తంభంపైకి ఎక్కి పరిశీలించగా కాసారంపై ఉడుం పడి చనిపోవడంతో సరఫరా నిలిచినట్లు గుర్తించి ఉడుంను తొలగించి సరఫరాను పునరుద్ధరించారు.

**ఎలక్ట్రానిక్ సామగ్రి దగ్ధం**

డోర్నకల్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం షాక్ సర్క్యూట్‌తో కంప్యూటర్లు, ప్రింటర్లు, అడాప్టర్ల నుంచి పొగలు వచ్చాయి. కార్యాలయంలో మెయిన్ ఆఫ్ చేసి ఉన్నా షాక్ సర్క్యూట్‌కు గురై ఎలక్ట్రానిక్ సామగ్రి పని చేయడం లేదని ఎంపీడీఓ అపర్ణ తెలిపారు.

**నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలి**

మరిపెడ: నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని వైద్యాధికారి గుగులోతు రవి వైద్య సిబ్బందికి సూచించారు. సోమవారం పీహెచ్‌సీలో పలువురు గర్భిణిలను పరీక్షించి వారికి రక్త పరీక్షలు చేసి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలుపై సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ కోటేశ్వరి, సూపర్‌వైజర్ లక్ష్మి, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

**నేటినుంచి జెండా ఆవిష్కరణలు**

దంతాలపల్లి: మండలంలో గల వివిధ గ్రామాలలో నేటినుంచి గీత కార్మికుల జెండా ఆవిష్కరణలు ఉంటాయని సంఘం మండల ప్రధాన కార్యదర్శి తండ చిన్న రాములు సోమవారం తెలిపారు. విజయవంతం చేయాలని కోరారు.

**ఆర్థికసాయం**

కేసముద్రం: మండలంలోని కల్వల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎల్లమ్మ కూతురు వివాహానికిగాను, మర్రివాడ యంగ్ ఇండియా యూత్ ఆధ్వర్యంలో రూ.15వేల ఆర్థికసాయం అందజేశారు.

**నూతన కమిటీ ఎన్నిక**

కేసముద్రం: మండలంలోని అమీనాపురం గ్రామంలో పురగిరి క్షత్రియ పెరక సంఘం గ్రామ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోకల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎర్రంశెట్టి అశోక్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా అచ్చ శేఖర్, పోకల సంపతయ్య, సహాయ కార్యదర్శులు కడారి రమేష్, మహేష్, కోశాధికారులు కృష్ణ, సురేష్ ఎన్నికయ్యారు.

**జయప్రదం చేయండి**

బయ్యారం: ఈనెల 7న హైదరాబాద్‌లో బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ భరోసా సభను జయప్రదం చేయాలని పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు బాధావత్ ప్రతాప్ పిలుపునిచ్చారు. సోమవారం సభ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కొత్త వినయ్‌బాబు, నాయకులు శ్రీనివాసరావు, నరేష్, సాయి, పాల్గొన్నారు.

**హనుమాన్ శోభాయాత్ర**

గూడూరు: మండలంలోని బ్రాహ్మణపల్లిలో ఆదివారం రాత్రి హనుమాన్ మాలాధరుల శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. హనుమాన్ విగ్రహాన్ని ట్రాక్టర్‌పై ఏర్పాటు చేసి, మాలాధరుల నృత్యాలతో నృత్యాలు చేస్తూ ఊరేగింపు ప్రారంభించారు. గురుస్వాములు పగిడిపాల దేవేందర్‌స్వామి, కర్ణాకర్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

## క్రైం కార్నర్..

**గుడుంబా స్థావరంపై పోలీసుల దాడులు**



గార్ల: మండలం లోని మర్రిగూడెం గ్రామంలో కాపుసారా స్థావరంపై సోమవారం పోలీసులు దాడులు నిర్వహించి 200 లీటర్ల బెల్లం పానకం, 10 లీటర్ల కాపుసారాను పట్టుకొని ధ్వంసం చేసి భూక్యా రాంజీపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న తెలిపారు. రాంజీ తన పంటచేలో గుట్టుచప్పుడు కాకుండా కాపుసారా కాస్తున్నాడని పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ దాడుల్లో కానిస్టేబుళ్లు మంగీలాల్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లం, పటిక పట్టివేత**

గూడూరు: మండలంలోని పడమటితండాలో ఓ ఇంట్లో నిల్వ చేసిన నల్లబెల్లం, పటికను సోమవారం పట్టుకున్నట్లు ఎస్సై రాణాప్రతాప్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం పడమటితండాకు చేరుకున్న తాము గుగులోతు మంగమ్మ ఇంట్లో సోదా చేశామన్నారు. 1500 కేజీల నల్లబెల్లం, క్వింటా పటిక లభించగా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. బానోతు మంగమ్మ, బానోతు మిత్యాపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

**పేకాట శిబిరంపై పోలీసుల దాడి**

మహబూబాబాద్ రూరల్: పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకోగా మరో ఇద్దరు పరారీలో ఉండగా వారి వద్ద నుంచి మూడు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, రూ.2,100 నగదును స్వాధీనం చేసుకున్నారు. మహబూబాబాద్ రూరల్ ఎస్సై బీ.రాంచరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు రూరల్ పోలీసులు మండలంలోని అయోధ్య గ్రామంలో సోమవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే విషయం తెలుసుకుని పోలీసులు దాడి చేశారు. అక్కడ రవికుమార్, సైదులు పట్టుబడగా వెంకటేష్, మహేందర్ పరారీ అయ్యారు. వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి మూడు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, రూ.2,100 నగదును స్వాధీనం చేసుకున్నారు. పేకాటరాయుళ్ల పట్టివేతపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

**విద్యుత్ షాక్‌తో గేదెలు మృతి**



కురవి: సీరోలు మండలం కాంపల్లి గ్రామానికి చెందిన పాల వ్యాపారి దుంపటి వెంకన్నకు చెందిన నాలుగు గేదెలు ఊరిబయట విద్యుత్ తీగలు తెగి కిందపడిపోయి ఉండడంతో వాటిని తాకిన రెండు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. రూ.2లక్షల నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదనతో తెలిపాడు.

## నిజాయితీ చాటుకున్న అమ్మాపురం వాసి

**పోగొట్టుకున్న పర్సు అప్పగింత**

తొర్రూరు: పోగొట్టుకున్న డబ్బులను తిరిగి ఇచ్చి మండల వాసి మానవత్వం చాటుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని అమ్మాపురం వాసి నాలి సంపత్ వ్యక్తిగత పని నిమిత్తం సోమవారం తొర్రూరులోని హరిపిరాల రోడ్డుకు వచ్చాడు. కూరగాయల మార్కెట్ సమీపంలో పర్సు దొరకగా దానిలో రూ.26,500 ఉన్నాయి. రెండు గంటల పాటు అక్కడే ఉండి పోగొట్టుకున్న వారు వస్తే ఇద్దామని చూశాడు. ఎవరూ రాకపోవడంతో స్థానిక కానిస్టేబుల్ తిరుమలేష్‌కు సమాచారం అందించాడు. కానిస్టేబుల్ డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తి సోమారం గ్రామానికి చెందిన ఎర్నగి స్రవంతిగా గుర్తించి ఆమెను పిలిపించాడు. కూరగాయల మార్కెట్ సమీపంలో నాలి సంపత్ సమక్షంలో డబ్బులు అందజేశాడు. అమ్మాపురం వాసి నిజాయితీకి స్థానికులు అభినందనలు తెలిపారు.